# ఏపీపీఎస్సీ గ్రూప్-2 స్క్రీనింగ్ టెస్ట్ మోడల్ పేపర్

**సమయం: 2 గంటల 30 నిమిషాలు** **మొత్తం ప్రశ్నలు: 150** **గరిష్ఠ మార్కులు: 150**

**1.** 2016, జనవరి 27న ఆంధ్రప్రదేశ్ సైన్స్ కాంగ్రెస్‌ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో ప్రారంభించారు. అయితే ఇక నుంచి ప్రతి సంవత్సరం ఏ నెలలో ఏపీ సైన్స్ కాంగ్రెస్‌ను నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నారు?

1) జనవరి 2) ఫిబ్రవరి 3) డిసెంబరు 4) నవంబరు

**2.** జలాంతర్గామి విధ్వంసక నౌక 'INS కద్మత్' ను విశాఖపట్నంలో 2016, జనవరి 7న అప్పటి భారత నౌకాదళాధిపతి అడ్మిరల్ ఆర్.కె. ధోవన్ తూర్పు నౌకాదళంలో చేర్చారు. ఈ యుద్ధనౌకను కోల్‌కతాలోని గార్డెన్ రీచ్‌షిప్ బిల్డింగ్ అండ్ ఇంజినీర్స్ లిమిటెడ్ సంస్థ నిర్మించింది. ఇది పూర్తిగా 90% స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందింది. అయితే 'కద్మత్' అంటే ఒక ......... పేరు.

1) వ్యక్తి 2) పర్వతం 3) నది 4) దీవి

**3.** పాకిస్థాన్ పాప్ గాయకుడు అద్నాన్ సమీకి కేంద్రప్రభుత్వం భారత పౌరసత్వం కల్పిస్తున్నట్లు ప్రకటించింది. లాహోర్ (పాకిస్థాన్) ఆయన జన్మస్థలం. అద్నాన్ వీసాపై 2001 నుంచి భారత్ సందర్శిస్తున్నారు. అయితే ఆయనకు కల్పించిన పౌరసత్వం ఎప్పటి నుంచి అమల్లోకి వస్తుంది?

1) 2016, జనవరి 1 2) 2016, జనవరి 12

3) 2016, జనవరి 15 4) 2016, జనవరి 18

**4.** 103వ జాతీయ సైన్స్ కాంగ్రెస్ గురించి కిందివాటిలో ఏది సరైంది?

1) ప్రధాని ఈ సదస్సును మైసూర్‌లో ప్రారంభించారు.

2) జనవరి 3 నుంచి 5 రోజులపాటు ఈ సదస్సు జరిగింది.

3) భారత్‌లో దేశీయ అభివృద్ధి, సైన్స్ అండ్ టెక్నాలజీ పాత్ర అనే ఇతివృత్తంలో ఈ సమావేశం జరిగింది.

4) పైవన్నీ

**5.** మన సౌర కుటుంబానికి కొన్ని ట్రిలియన్ కిలోమీటర్ల దూరంలో శాస్త్రవేత్తలు అతిపెద్ద సౌర కుటుంబాన్ని గుర్తించారు. ఈ సౌర కుటుంబంలో అతిపెద్ద గ్రహం ప్లూటో కంటే 140 రెట్లు పెద్దదిగా, బృహస్పతి ద్రవ్యరాశి కంటే 12 – 15 రెట్లు అధికంగా ఉంది. శాస్త్రవేత్తలు దీనికి పెట్టిన పేరు ఏమిటి?

1) 2 MASS J2126–J8186 2) 2 MASS J2126–J8140

3) 3 MASS J3126–J8186 4) 3 MASS J2126–J8140

**6.** గూగుల్ ప్రాజెక్ట్ లూన్‌లో భాగంగా ఇటీవల 2016, ఫిబ్రవరి 19న హీలియం బెలూన్లను కింది ఏ దేశంలో ప్రవేశపెట్టారు?

1) శ్రీలంక 2) బంగ్లాదేశ్ 3) మాల్దీవులు 4) మయన్మార్

**7.** ఆంధ్రప్రదేశ్‌లో నెల్లూరు జిల్లా, ముత్తుకూరు మండలం, నేలటూరులో 4,240 మెగావాట్ల కరెంటు విద్యుత్ కేంద్రాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్ర విద్యుత్ శాఖామంత్రి పీయూష్ గోయల్ జాతికి అంకితం చేశారు. అయితే వీటికి సంబంధించి కిందివాటిలో సరైంది?

1) దీనిలో ఒకదానికి నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి పేరు పెట్టారు

2) ఇవి రెండూ సౌర విద్యుత్ కేంద్రాలే

3) దీనిలో ఒకదానికి రాష్ట్రంలోనే అతిపెద్ద ప్రత్యక్ష పెట్టుబడి రూ.20,000 కోట్లు పెట్టారు.

4) పైవన్నీ

**8.** 2016, ఫిబ్రవరిలో హరియాణాలో జాట్ ఆందోళనకారులు తమను OBC జాబితాలో చేర్చాలంటూ అల్లర్లు చేశారు. ఈ ఘటనలో 15 మంది మరణించారు. అప్పుడు కేంద్ర ప్రభుత్వం కింది ఎవరి నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు, విద్యాసంస్థల్లో రిజర్వేషన్ల డిమాండు పరిశీలించేందుకు కమిటీని నియమిస్తున్నట్లు ప్రకటించింది?

1) వెంకయ్య నాయుడు 2) ప్రకాష్ జవదేకర్

3) అరుణ్ జైట్లీ 4) స్మృతి ఇరానీ

**9.** కిందివాటిలో 2016, ఫిబ్రవరిలో ఏ దేశానికి చెందిన ప్రధాని భారత్‌లో పర్యటించలేదు?

1) స్వీడన్ 2) యూఏఈ 3) ఫిన్లాండ్ 4) నేపాల్

**10.** కిందివారిలో ఎవరు 2016, ఫిబ్రవరిలో బ్రూనె, థాయిలాండ్ ప్రదేశాలను పర్యటించి వివిధ ఒప్పందాల మీద సంతకాలు చేశారు?

1) భారత రాష్ట్రపతి 2) భారత ప్రధాని

3) భారత విదేశాంగశాఖ మంత్రి 4) భారత ఉపరాష్ట్రపతి

**11.** 2016, మార్చి 28న ఇస్రో 'GIRI' వ్యవస్థను ఏర్పాటు చేసింది. 'GIRI' అంటే ఏమిటి?

1) Gadanki Ionospheric Radar Interferometer

2) Gadanki Radar System Interferometer

3) Gogula Mandyam Ionospheric Radar Interferometer

4) Gogula Mandyam radar system Interferometer

**12.** 2016, మార్చి 28న నేషనల్ ఎమర్జెన్సీ నంబరును తీసుకురావడానికి కేంద్ర అంతర మంత్రిత్వ టెలికాం కమిషన్ ఆమోదం తెలిపింది. ఏ అత్యవసర పరిస్థితికైనా ఒకే నంబరును టెలీకాం క్రమబద్ధీకరణ ప్రాధికార సంస్థ (TRAI) సిఫార్సు చేసింది. ఆ నంబరెంత?

1) 911 2) 999 3) 211 4) 112

**13.** PSLV–C–32 ద్వారా 2016, మార్చి 10న శ్రీహరికోటలోని సతీష్‌ధావన్ స్పేస్ సెంటర్ నుంచి IRNSS – IF అనే ఉపగ్రహాన్ని కక్ష్యలోకి ప్రవేశపెట్టారు. ఇండియన్ రీజినల్ నావిగేషన్ శాటిలైట్ సిస్టమ్‌లో భాగంగా ఇది ఎన్నో ఉపగ్రహం?

1) 6 2) 7 3) 8 4) 9

**14.** అమెరికాకు చెందిన ఫోర్బ్స్ పత్రిక 2016, మార్చి 1న విడుదల చేసిన ప్రపంచ సంపన్నుల జాబితాలో మైక్రోసాఫ్ట్ సహా వ్యవస్థాపకుడు బిల్‌గేట్స్ 75 బిలియన్ డాలర్ల సంపదతో మొదటి స్థానంలో ఉన్నారు. అయితే భారత్‌కు చెందిన ముఖేష్ అంబానీ ఎన్నోస్థానంలో ఉన్నారు?

1) 8 2) 36 3) 44 4) 84

**15.** అంగారక గ్రహంపై జీవం ఉనికిని గుర్తించడానికి 2016, మార్చి 14న ప్రోటాన్ రాకెట్ ద్వారా వ్యోమనౌకను ప్రయోగించారు. దీనికి సంబంధించి కిందివాటిలో అసత్యమైంది?

1) రష్యా, యూరప్ సంయుక్తంగా ప్రయోగించాయి.

2) అమెరికాలోని నాసా నుంచి ప్రయోగించారు.

3) మీథేన్‌ను విశ్లేషించడం ఈ ప్రయోగం ప్రధాన లక్ష్యం.

4) ఈ ప్రాజెక్టును ఎక్సోమార్స్ – 2016 కింద చేపట్టారు.

**16.** ఇటీవల భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ తయారుచేసిన అత్యంత తేలికైన పదార్థం పేరేంటి?

1) సిలికా ఏరోజెల్ 2) బ్లూఎయిర్

3) సిలికా ఏరోజెల్, బ్లూఎయిర్ 4) ఏదీకాదు

**17.** గాంధీజీ మనుమరాలు తారా గాంధీ భట్టాచటర్జీకి అంతర్జాతీయ అవార్డు వచ్చింది. 2016, ఏప్రిల్‌లో ఈ పురస్కారాన్ని బహూకరించారు. అయితే కిందివాటిలో సరికానిది ఏది?

1) కస్తూర్బా నేషనల్ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా వృద్ధులకు సేవలందిస్తున్నారు.

2) ఈ అత్యున్నత పురస్కారం పేరు ఆర్డర్ ఆఫ్ ఆర్ట్స్.

3) ఈ అవార్డు ఫ్రాన్స్‌కు చెందిన అత్యున్నత పురస్కారం.

4) ఏదీకాదు

**18.** లారెన్ వరల్డ్ స్పోర్ట్స్ అవార్డులను 2016, ఏప్రిల్ 18న బెర్లిన్‌లో ప్రదానం చేశారు. వీటిలో స్పోర్ట్స్ పర్సన్ ఆఫ్ ది ఇయర్ అవార్డును నోవాక్ జకోవిచ్ మూడోసారి గెలుచుకున్నారు. అయితే ఈ అవార్డును ఏమని పిలుస్తారు?

1) ఆస్కార్ ఆఫ్ స్పోర్ట్స్ 2) ఎవరెస్ట్ ఆఫ్ స్పోర్ట్స్

3) గోల్డెన్ అవార్డ్స్ ఆఫ్ స్పోర్ట్స్ 4) గ్రేటెస్ట్ అవార్డ్స్ ఆఫ్ స్పోర్ట్స్

**19.** ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన 2016, ఏప్రిల్‌లో సమావేశమైన కేంద్రమంత్రి వర్గం 'ఒకే ర్యాంక్ – ఒకే పెన్షన్' కార్యక్రమాన్ని అమలు చేసేందుకు ఆమోదం తెలిపింది. అయితే ఈ ప్రయోజనం ఎప్పటి నుంచి అమల్లోకి వస్తుంది?

1) 2013, జులై 1 2) 2014, జులై 1 3) 2015, జులై 1 4) 2016, జులై 1

**20.** 2016, ఏప్రిల్ 12న ఏ దేశంలో ఆ దేశ ప్రభుత్వానికి వ్యతిరేకంగా 'ఆపరేషన్ ఒమరి' పేరుతో భారీ ఎత్తున పోరాటం ప్రారంభించినట్లు ఓ ఉగ్రవాద సంస్థ ప్రకటించింది?

1) ఆఫ్ఘనిస్థాన్ 2) సిరియా 3) ఇరాన్ 4) ఇరాక్

**21.** 2016, మే 1న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఉత్తర్‌ప్రదేశ్‌లోని బలియాలో 'ప్రధాని ఉజ్వల్ యోజనా' పథకాన్ని ప్రారంభించారు. దీనికి సంబంధించి కిందివాటిలో సరికానిది?

1) వచ్చే 3 ఏళ్లలో రూ.8,000 కోట్లు దీనిమీద వెచ్చిస్తారు.

2) 5 కోట్ల పేద కుటుంబాలకు ఉచితంగా వంట గ్యాస్ అందించడం దీని లక్ష్యం.

3) ప్రతి ఎల్‌పీజీ కనెక్షన్‌కు ఈ పథకం కింద 1600 రూపాయల ఆర్థిక సహాయం లభిస్తుంది.

4) దేశంలో వంట గ్యాస్ రాయితీని వదులుకున్నవారిలో 16.44 లక్షలతో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో ఉంది.

**22.** 2016, మే 12న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దారిద్ర్యరేఖకు కింద ఉన్న కుటుంబాల వార్షిక ఆదాయ పరిమితిని గ్రామీణ ప్రాంతాల్లో రూ.60,000 నుంచి ఎంతకు పెంచాలని నిర్ణయించింది?

1) రూ.86,000 2) రూ.81,000 3) రూ.1,00,000 4) ఏదీకాదు

**23.** పాకిస్థాన్ బస్ డ్రైవర్ కుమారుడైన సాదిక్‌ఖాన్ తొలిసారిగా లండన్ మేయర్‌గా ఎంపికైన ముస్లింగా చరిత్రకెక్కారు. ఆయన తన ప్రత్యర్థి జాక్ గోల్డ్‌స్మిత్‌పై 57% ఓట్ల మెజార్టీతో గెలిచారు. సాదిక్ ఏ పార్టీకి చెందినవారు?

1) లేబర్ 2) కన్జర్వేటివ్ 3) రిపబ్లిక్ 4) డెమోక్రటిక్

**24.** 2016, మేలో బ్రెజిల్ అధ్యక్షురాలు దిల్మా రౌసెఫ్‌ను ఆ దేశ సెనెట్ అభిశంసించింది. అయితే ఆమె స్థానంలో తాత్కాలికంగా అధ్యక్ష పీఠం ఎక్కింది ఎవరు?

1) లూయీజ్ ఇనాసియోలాలా డిసిల్వా

2) మిచెల్ టీమర్

3) జాన్ కార్ వాష్

4) యెన్‌సలో

**25.** భారత ఖండాంతర క్షిపణి పృథ్వీ – 2 ఎన్ని కిలోగ్రాముల వార్‌హెడ్‌ను మోసుకెళ్లగలదు?

1) 1000 2) 500 3) 1500 4) 2000

**26.** భారత కేంద్ర ప్రభుత్వం ఇటీవల క్యాన్సర్ కారకమైన ఒక పదార్థాన్ని ఆహార పదార్థాల్లో వాడరాదని నిషేధం విధించింది అది ఏమిటి?

1) పొటాషియం బ్రోమైడ్ 2) పొటాషియం బ్రోమేట్

3) పొటాషియం సైనైడ్ 4) పొటాషియం క్లోరేట్

**27.** 2016, జూన్‌లో కిందివాటిలో దేన్ని భారత నావికాదళంలోకి అధికారికంగా ప్రవేశపెట్టారు?

1) వరుణాస్త్ర 2) BCGS అర్నదేశ్ 3) INS తారక 4) INS కర్ణ

**28.** మలబార్ ఎక్సర్‌సైజ్ పేరిట, భారత్, జపాన్, అమెరికా దేశాలు 2016, జూన్ 10 నుంచి 17 వరకు యుద్ధనౌకాదళ విన్యాసాలు నిర్వహించాయి. తూర్పు చైనా సముద్రానికి సంబంధించిన వివాదాస్పద జలాలకు చేరువలో ఈ యుద్ధ విన్యాసాలు జరిగాయి. దీని గురించి కిందివాటిలో సరికానిది ఏది?

1) భారత్ తరపున INS సహ్యాద్రి, సాత్పురా నౌకలు పాల్గొన్నాయి.

2) 1990 నుంచి భారత్, అమెరికా ఏటా ఈ విన్యాసాలు నిర్వహిస్తున్నాయి.

3) 2015 నుంచి జపాన్ కూడా ఇందులో చేరింది.

4) పైవన్నీ

**29.** 2016 ఫ్రెంచ్ ఓపెన్ మహిళల సింగిల్స్ గురించి కిందివాటిలో సరికానిది-

1) 2016, జూన్ 4న ప్యారిస్‌లో మహిళల సింగిల్స్ ఫైనల్ జరిగింది.

2) ఫైనల్స్‌లో జర్మనీకి చెందిన ముగురుజా, అమెరికాకు చెందిన సెరీనా విలియమ్స్ విజయం సాధించారు.

3) ముగురుజా తన కెరీర్‌లో తొలిసారి గ్రాండ్‌స్లామ్ టైటిల్ గెలిచింది.

4) పైవన్నీ

**30.** ఆసియాలోనే అతిపెద్ద ఆయుధ కర్మాగారం పుల్గావ్‌లో ప్రమాదం సంభవించి 16 మంది మరణించారు. ఇది 2016, జూన్ 1న జరిగింది. అయితే ఇంతకు పుల్గావ్ ఏ రాష్ట్రంలో ఉంది?

1) మహారాష్ట్ర 2) హరియాణా 3) జమ్మూకశ్మీర్ 4) పంజాబ్

**31.** భారత పార్లమెంట్ ఇటీవల రీజినల్ సెంటర్ బయోటెక్నాలజీ బిల్లు – 2016ను ఆమోదించింది. భారత బయోటెక్నాలజీ రీజినల్ సెంటర్ ఎక్కడ ఉంది?

1) అలహాబాద్ 2) ఫరీదాబాద్ 3) అహ్మదాబాద్ 4) వరంగల్

**32.** ఇటీవల 2016, జులైలో దేశంలోనే తొలిసారిగా పూర్తిగా జీవ ఇంధనంతో నడిచే బస్సును ఏ రాష్ట్రంలో ప్రారంభించారు?

1) ఆంధ్రప్రదేశ్ 2) తెలంగాణ 3) కర్ణాటక 4) తమిళనాడు

**33.** 2016, జులైలో 'నమామి గంగే' పథకాన్ని హరిద్వార్‌లో ప్రారంభించారు. అయితే కిందివాటిలో గంగానది ప్రవహించని రాష్ట్రం ఏది?

1) హిమాచల్ ప్రదేశ్ 2) ఉత్తర్‌ప్రదేశ్ 3) బిహార్ 4) ఝార్ఖండ్

**34.** 2016, జులైలో పోకేమాన్ అనే మొబైల్ గేమ్‌ను విడుదల చేశారు. పోకేమాన్ అంటే జేబులో భూతం అని అర్థం. ఇంతకీ ఈ గేమ్‌ను ఏ సంస్థ రూపొందించింది?

1) రెడీనెస్ నెట్‌వర్క్ 2) బూస్టర్ 3) నియాంటిక్ 4) కాల్గరీ

**35.** 2016, జులైలో చైనాలో చెంగ్డూలో జరిగిన ఫిడే మహిళల గ్రాండ్ ప్రి చెస్ టోర్నమెంట్ విజేత ద్రోణవల్లి హారిక. అయితే ఈమె ఎవరిని ఓడించింది?

1) కోనేరు హంపి 2) జోంగ్ లీ 3) మేరిల్లా కార్పోవ్ 4) ఏదీకాదు

**36.** స్వచ్ఛ్ సర్వేక్షణ్ – 2017ను కేంద్ర పట్టణాభివృద్ధి శాఖా మంత్రి వెంకయ్య నాయుడు 2016, ఆగస్టు 6న న్యూదిల్లీలో ప్రారంభించారు. స్వచ్ఛ భారత్ కోసం టోల్ ఫ్రీ నెంబర్‌ను కూడా ఏర్పాటు చేశారు. అది ఎంత?

1) 1950 2) 1551 3) 1969 4) 1951

**37.** దేశంలోనే మొదటిసారిగా వైద్య పరికరాల తయారీకి ఉద్దేశించిన ఆంధ్రప్రదేశ్ మెడికల్ టెక్నాలజీ జోన్ AMTZకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆగస్టు 19న శంకుస్థాపన చేశారు. దీన్ని ఏ జిల్లాలో ఏర్పాటు చేస్తున్నారు?

1) నెల్లూరు 2) చిత్తూరు 3) కృష్ణా 4) విశాఖపట్నం

**38.** భారతీయుల Financing తీరుతెన్నులు ఏ విధంగా ఉన్నాయో అధ్యయనం చేయడానికి భారత రిజర్వు బ్యాంకు 2016, ఆగస్టు 4న ఒక కమిటీని నియమించింది. దీనికి ఎవరు నేతృత్వం వహిస్తున్నారు?

1) తరుణ్ రామదురై 2) మార్కండేయ కట్జూ 3) బస్సొన్ 4) అమితాబ్ కాంత్

**39.** ప్రపంచంలో మొదటి క్వాంటం ఉపగ్రహాన్ని చైనా 2016, ఆగస్టులో విజయవంతంగా అంతరిక్షంలోకి ప్రయోగించింది. దీన్ని ఏ రాకెట్ ద్వారా ప్రయోగించారు.?

1) ఏరియన్ – 5
2) లాంగ్‌మార్చ్ – 2డి
3) జిన్ యంగ్ – 3సి
4) ఏదీకాదు

**40.** 2016, ఆగస్టు 15న ఐక్యరాజ్య సమితిలో ఎ.ఆర్. రెహమాన్ ప్రత్యేక గీత కచేరి కార్యక్రమం జరిగింది. దీని గురించి కిందివాటిలో సరైంది?

1) ఎం.ఎస్. సుబ్బులక్ష్మి శత జయంతి సందర్భంగా ఈ కార్యక్రమం జరిగింది.
2) ఒక భారతీయుడు ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం ఇదే మొదటిసారి.
3) ఎం.ఎస్. సుబ్బులక్ష్మి 1965లో ఇలాంటి ప్రదర్శన ఇచ్చారు.
4) పైవన్నీ

**41.** 2016, సెప్టెంబరులో విడుదలైన సంతోష్ సూచీ గురించి కిందివాటిలో సరికానిది?

1) ఈ సూచీలో డెన్మార్క్ ప్రథమ స్థానం, భారత్ 118వ స్థానంలో ఉన్నాయి.
2) మధ్యప్రదేశ్ సంతోష మంత్రిత్వ శాఖను ప్రవేశపెట్టనుంది.
3) భారత్‌లో ఎక్కువగా సంతోషంగా ఉండే నగరాలు చండీగఢ్, లఖ్‌నవూ, దిల్లీ
4) IIT ఐఐటీ ముంబయి హ్యాపినెస్ కోర్సులను ప్రారంభించింది.

**42.** 2016, సెప్టెంబరు 22న భారత్ తన 500వ టెస్టు ఆడింది. అయితే దీని గురించి కిందివాటిటో సరికానిది-

1) భారత్ తన తొలి టెస్ట్ ఇంగ్లండ్‌తో ఆడింది.
2) భారత్ తన తొలి టెస్ట్ విజయం ఇంగ్లండ్‌పై నమోదు చేసింది.
3) భారత్ తన తొలి టెస్ట్ సిరీస్‌ను ఇంగ్లండ్‌పై గెలిచింది.
4) భారత్ తన 500వ టెస్టును న్యూజిలాండ్‌తో కాన్పూర్‌లో ఆడింది.

**43.** 2016, సెప్టెంబరు 26న PSLV–C–35ను నెల్లూరులోని సతీష్‌ధావన్ స్పేస్ సెంటర్ నుంచి ప్రయోగించారు. దీని లక్ష్యం?

1) ఒకే కక్ష్యలోకి అనేక ఉపగ్రహాలు పంపడం.
2) వేర్వేరు కక్ష్యల్లోకి ఒకే ఉపగ్రహాన్ని వివిధ రాకెట్ల ద్వారా ప్రయోగించడం.
3) ఒకే రాకెట్ ద్వారా వేర్వేరు ఉపగ్రహాలను వేర్వేరు కక్ష్యల్లోకి పంపించడం.
4) విదేశాలకు చెందిన అనేక ఉపగ్రహాలను ప్రయోగించడం.

**44.** 2016, సెప్టెంబరు 23న 'సిటిజన్ అండ్ సొసైటీ' అనే పుస్తక ఆవిష్కరణ జరిగింది. అయితే ఈ పుస్తక రచయిత ఎవరు?

1) ప్రణబ్ ముఖర్జీ 2) హమీద్ అన్సారీ
3) ఉర్జిత్ పటేల్ 4) ప్రకాశ్ జవదేకర్

**45.** కృష్ణా, గుంటూరు జిల్లాలోని మొత్తం ఎన్ని మండలాలు CRDA పరిధిలోకి వస్తాయి?

1) 3 2) 15 3) 29 4) 58

**46.** అమెరికా న్యూస్ అండ్ వరల్డ్ రిపోర్ట్‌లో బెస్ట్ గ్లోబల్ యూనివర్సిటీల జాబితాలో మనదేశంలోని ఉత్తమ విశ్వవిద్యాలయాల్లో హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయానికి ఎన్నో ర్యాంకు దక్కింది?

1) 10వ 2) 12వ 3) 13వ 4) 14వ

**47.** ఏ దేశం అత్యంత రహస్యంగా అభివృద్ధి చేసిన స్టెల్త్ యుద్ధ విమానం జె – 20ను తొలిసారిగా బహిరంగపరిచింది?

1) రష్యా 2) అమెరికా 3) దక్షిణ కొరియా 4) చైనా

**48.** హౌస్ ఇండియా, ఇస్లామిక్ మదర్సా బోర్డుల సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ శాంతి సదస్సును ఏ నగరంలో నిర్వహించారు?

1) హైదరాబాద్ 2) తిరుపతి 3) దిల్లీ 4) బెంగళూరు

**49.** త్రైపాక్షిక ఒప్పందంలో భాగంగా ఛాబాహార్ పోర్టు చుట్టూ ప్రాంతీయ నెట్‌వర్క్ అభివృద్ధిని చేస్తారు. అయితే ఈ పోర్టు ఏ దేశంలో ఉంది?

1) ఇండియా 2) ఆఫ్ఘనిస్థాన్ 3) ఇరాన్ 4) ఇరాక్

**50.** ఇటీవల జరిగిన GST కౌన్సిల్ సమావేశంలో పన్ను మినహాయింపు పొందుతున్న వస్తుసేవల జాబితాను ఎంతకు కుదించారు?

1) 90 2) 110 3) 170 4) 190

**51.** కిందివాటిలో స్వేచ్ఛా హక్కుకు సంబంధించి సరికానిది ఏది?

1) నార్కో అనాలసిస్ పరీక్ష రాజ్యాంగ వ్యతిరేకమని సెల్వీ వర్సెస్ కర్ణాటక కేసులో సుప్రీంకోర్టు పేర్కొంది.

2) ఆర్టికల్ 20(3)కు వ్యతిరేకంగా ఉంది కాబట్టి నార్కో అనాలసిస్ పరీక్ష రద్దు చేయాలని కొబాడ్ గాంధీ కేసులో సుప్రీంకోర్టు పేర్కొంది.

3) నార్కో అనాలసిస్ పరీక్షను తీవ్రమైన కేసుల్లో మాత్రమే కొన్ని పరిమితులకు లోబడి నిర్వహించాలని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కేసులో సుప్రీంకోర్టు పేర్కొంది.

4) పైవన్నీ సరికానివే.

**52.** కింది ఆర్టికల్స్‌కి సంబంధించి సరికానిది ఏది?

1) ఆర్టికల్ 20(1) – ఏ వ్యక్తిని నేరం చేయకుండా శిక్షించరాదు.

2) ఆర్టికల్ 20(2) – ఒక నేరానికి ఒకసారి మాత్రమే శిక్షించాలి.

3) ఆర్టికల్ 20(3) – నేరం చేసిన వ్యక్తిని తనకు తానుగా వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పాలని ఒత్తిడి చేయరాదు.

4) ఆర్టికల్ 20(4) – స్వేచ్ఛాయుత పరిస్థితుల్లోనే నేర విచారణ చేయాలి.

**53.** ఆర్టికల్ 21కి సంబంధించి జీవించే హక్కు భావనను మన రాజ్యాంగ నిర్మాతలు జపాన్ నుంచి గ్రహించారు. దీనికి సంబంధించి సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుల్లో సరికానిది ఏది?

1) ఖత్రి వర్సెస్ బిహార్ కేసు – సమాన పనికి సమాన వేతనం ఇవ్వాల్సిందే.

2) జ్ఞాన్ కౌర్ వర్సెస్ పంజాబ్ కేసు – మరణించే హక్కు ప్రాథమిక హక్కు కాదు.

3) ఉన్ని కృష్ణన్ వర్సెస్ ఆంధ్రప్రదేశ్ – 14 ఏళ్లలోపు పిల్లలకు విద్యార్జన హక్కు కల్పించాలి.

4) చంద్రభాను వర్సెస్ మహారాష్ట్ర – సస్పెండ్ అయిన ప్రభుత్వోద్యోగికి నెలకు ఒక రూపాయి చొప్పున చెల్లించడం రాజ్యాంగ విరుద్ధం.

www.eenadupratibha.net

**54.** ఆర్టికల్ 21 (A) కు సంబంధించి కిందివాటిలో సరికానిది-

1) ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్యాహక్కు చట్టాన్ని 2009లో పార్లమెంటు ఆమోదించింది. ఇది 2010, ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వచ్చింది.

2) ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్యాహక్కు చట్టం చేసిన దేశాల్లో భారత్ స్థానం 135.

3) ఉచిత నిర్బంధ విద్యను అందించాలని తొలిసారిగా 1911లో దాదాభాయ్ నౌరోజీ ఆంగ్లేయులను డిమాండ్ చేశారు.

4) భారత ప్రభుత్వం 86వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా (2002) ప్రాథమిక హక్కుల్లో ఆర్టికల్ 21(A)ను చేర్చింది.

**55.** కింది చట్టాలకు సంబంధించి సరికాని దాన్ని గుర్తించండి.

1) Preventive detention Act 1950లో రూపొంచి, 1969లో రద్దు చేశారు.

2) Maintenance Internal Security Actను 1971లో రూపొందించగా, 1978లో రద్దు చేశారు.

3) National Security Actను 1980లో రూపొందించగా, 1999లో రద్దు చేశారు.

4) TADAను 1985లో రూపొందించగా, 1995లో రద్దు చేశారు.

**56.** ప్రాథమిక హక్కులపై ఆంక్షల విషయంలో కిందివాటిలో సరికానిది–

1) 352వ నిబంధన ప్రకారం జాతీయ అత్యవసర పరిస్థితిలో కొన్ని ప్రాథమిక హక్కులపై ఆంక్షలు విధించవచ్చు.

2) 20, 21 నిబంధనల్లో ఉన్న ప్రాథమిక హక్కులను ఎప్పుడూ కూడా రద్దు చేయరాదు.

3) ఇప్పటివరకు దేశంలో ప్రాథమిక హక్కులను 3 సార్లు రద్దు చేశారు.

4) రాజ్యాంగం అమల్లోకి వచ్చినప్పటి నుంచి ప్రాథమిక హక్కులను ఒకసారి కూడా రద్దు చేయలేదు.

**57.** 42వ రాజ్యాంగ సవరణకు సంబంధించి కిందివాటిలో సరికానిది-

1) ఈ చట్టాన్ని 1976లో ఇందిరాగాంధీ హయాంలో చేశారు.

2) ఈ చట్టాన్ని 'మినీ రాజ్యాంగం' అని పిలుస్తారు.

3) లౌకిక, సామ్యవాద, సమగ్రత అనే పదాలను ఈ చట్టం ద్వారా చేర్చారు.

4) ఈ చట్టంలో 49 ఆర్టికల్స్‌ని సవరించారు.

**58.** ఆస్తిహక్కుకు సంబంధించిన కేసుగా కిందివాటిలో దేన్ని పరిగణిస్తారు?

1) గోలక్‌నాథ్ కేసు – 1967

2) కేశవానంద భారతి కేసు – 1973

3) మినర్వామిల్స్ – 1980

4) ఎ.కె. గోపాలన్ కేసు – 1950

**59.** కింది రిట్‌ల పదజాలంలో సరికానిది ఏది?

1) కోవారంటో – (By what authority) ఏ అధికారంతో

2) హెబియస్ కార్పస్ – (Have Body) ప్రవేశపెట్టండి

3) మాండమస్ – (Do your duty) ఆదేశం

4) సెర్షియోరరీ – (By which way) ఏ మార్గంలో

**60.** సాంస్కృతిక, విద్యాహక్కుల్లో దాగి ఉన్న ఉద్దేశం-

1) నిరక్షరాస్యతను రూపుమాపుతాయి.

2) అల్ప సంఖ్యాక వర్గీయుల సంస్కృతిని పరిరక్షించడానికి సహాయపడతాయి.

3) ఒకే సంస్కృతిని రూపొందిస్తాయి.

4) భారత దేశ సంస్కృతిని రక్షించడానికి సహాయపడవు.

**61.** కింద పేర్కొన్న రాష్ట్రపతులు, వారి పదవీ కాలానికి సంబంధించిన సరైన వరుస క్రమం ఏది?

1) ఆర్. వెంకట్రామన్, జ్ఞానీజైల్ సింగ్, శంకర్ దయాళ్ శర్మ, కె.ఆర్. నారాయణన్

2) జ్ఞానీ జైల్ సింగ్, ఆర్. వెంకట్రామన్, శంకర్ దయాళ్ శర్మ, కె.ఆర్. నారాయణన్

3) జ్ఞానీ జైల్ సింగ్, శంకర్ దయాళ్ శర్మ, కె.ఆర్. నారాయణన్, ఆర్. వెంకట్రామన్

4) శంకర్ దయాళ్ శర్మ, ఆర్. వెంకట్రామన్, కె.ఆర్. నారాయణన్, జ్ఞానీ జైల్ సింగ్

**62.** రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డికి సంబంధించి కిందివాటిలో సరికానిది-

1) 9 జనతా రాష్ట్ర ప్రభుత్వాలను రద్దు చేశారు.

2) చరణ్ సింగ్ ప్రభుత్వ పతనం తర్వాత జగ్జీవన్‌రామ్‌కు ప్రభుత్వ ఏర్పాటుకు అవకాశం ఇవ్వలేదు.

3) లోక్ సభ స్పీకర్‌గా పనిచేసి రాష్ట్రపతి అయిన తొలివ్యక్తి.

4) అతిపెద్ద వయసులో (63 ఏళ్లు) రాష్ట్రపతి అయ్యారు.

**63.** వివిధ రాష్ట్రపతుల కాలానికి సంబంధించిన విశేషాల్లో సరికానిది-

1) జ్ఞానీ జైల్ సింగ్ – ఆపరేషన్ బ్లూ స్టార్

2) ఆర్. వెంకట్రామన్ – ఫ్రంట్ ప్రభుత్వాల ప్రారంభం

3) శంకర్ దయాళ్ శర్మ – గోద్రా అల్లర్లు

4) కె.ఆర్. నారాయణన్ – రాజ్యాంగం పునఃసమీక్ష కమిషన్

**64.** కిందివాటిలో సరికానిది ఏది?

1) రాష్ట్రపతి పదవికి పోటీ చేసిన తొలి మహిళ – లక్ష్మీ సెహగల్

2) జాతీయ ప్రభుత్వ ఏర్పాటును ప్రతిపాదించిన రాష్ట్రపతి – ఆర్. వెంకట్రామన్

3) ఉపరాష్ట్రపతి, తాత్కాలిక రాష్ట్రపతి, రాష్ట్రపతిగా పనిచేసింది – వి.వి. గిరి.

4) వరల్డ్ స్టేట్స్‌మన్ అవార్డు పొందిన రాష్ట్రపతి – ఎ.పి.జె. అబ్దుల్ కలాం

**65.** అమెరికాను ఆదర్శంగా తీసుకుని రాజ్యాంగ పరిషత్‌లో ఉపరాష్ట్రపతి పదవిని ప్రతిపాదించినదెవరు.?

1) బి.ఆర్. అంబేద్కర్ 2) హెచ్.వి. కామత్

3) కె.ఎం. మున్షీ 4) కె.టి. షా

**66.** రాష్ట్రపతి ఆర్టికల్ 143 ప్రకారం సుప్రీంకోర్టు న్యాయ సలహాను కోరగా సుప్రీంకోర్టు ఇచ్చిన న్యాయ సలహాల్లో లేనిది ఏది?

1) సీ-కస్టమ్స్ యాక్ట్ – 1963

2) సహజ వాయువు చట్టం – 2001

3) ఏక సభ్య ఎన్నికల సంఘాన్ని బహుళ సభ్య ఎన్నికల సంఘంగా మార్చడం – 1989

4) పంజాబీ నదీజలాల ఒప్పందం – 2004

**67.** 1987లో ఏర్పాటు చేసిన న్యాయ సహాయ సేవల చట్టం ఎప్పటి నుంచి 'జాతీయ న్యాయసేవల ఆథారిటీ'గా అమల్లోకి వచ్చింది?

1) 1988 2) 1990 3) 1992 4) 1995

**68.** 1811లో మొదటిసారిగా స్వలింగ సంపర్కాన్ని చట్టబద్ధం చేసిన దేశం ఏది?

1) నెదర్లాండ్స్ 2) న్యూజిలాండ్

3) స్వీడన్ 4) నార్వే

**69.** ఇద్దరు పురుషులు లేదా ఇద్దరు మహిళల మధ్య జరిగే స్వలింగ సంపర్కం చట్ట విరుద్ధం అని 2013, డిసెంబరు 11న ఏ కేసు సందర్భంగా సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది?

1) బి.పి. సింఘాల్ 2) నేహామాలిని 3) రుధిరకృప 4) ప్రథం ఇండియా

**70.** స్వలింగ సంపర్కాన్ని చట్ట విరుద్ధంగా ప్రకటిస్తున్న 'ఇండియన్ పీనల్ కోడ్'లోని సెక్షన్ ఏది?

1) ఐపీసీ – 366 2) ఐపీసీ – 377 3) ఐపీసీ – 388 4) ఐపీసీ – 399

**71.** జిల్లా పరిషత్‌లో ఉండే 7 స్థాయీ సంఘాల్లో లేనిది ఏది?

1) ప్రణాళిక, ఆర్థిక స్థాయీ సంఘం, వ్యవసాయాభివృద్ధి స్థాయీ సంఘం

2) విద్య, వైద్య స్థాయీ సంఘం, గ్రామీణాభివృద్ధి స్థాయీ సంఘం

3) విపత్తు నిర్వహణ స్థాయీ సంఘం

4) స్త్రీ సంక్షేమ స్థాయీ సంఘం

**72.** అమెరికాలో జరిగిన "International Visitors Leadership Programme" లో పాల్గొన్న ఒడిశాలోని గంజాం జిల్లా 'ధుంకపరా' గ్రామ సర్పంచ్ ఎవరు?

1) ఆరతీ దేవి 2) థిన్నా బీబీ 3) జంగమ్మ 4) రూప్ సంతోషి

**73.** ఆంధ్రప్రదేశ్‌లో 2016, మార్చిలో స్థానిక సంస్థల ప్రతినిధులకు పెరిగిన వేతనాలకు సంబంధించి సరికానిది ఏది?

1) జడ్పీటీసీ సభ్యుడు – రూ.6,000 2) సర్పంచ్ – రూ.3,000

3) ఎంపీటీసీ సభ్యుడు – రూ.4,000 4) జడ్పీ ఛైర్మన్ – రూ.40,000

**74.** గ్రామ పంచాయతీ సాధారణ ముద్ర తమ వద్ద భద్రంగా ఉందని ప్రతి సంవత్సరం ఏ తేదీ నాటికి గ్రామ పంచాయతీ సెక్రెటరీ జిల్లా కలెక్టరుకు ధ్రువీకరణ పత్రాన్ని అందజేయాలి?

1) మార్చి 31 2) జులై 31 3) డిసెంబరు 31 4) జనవరి 31

**75.** పి.వి. నరసింహారావు ప్రభుత్వం 73వ రాజ్యాంగ సవరణ చట్టం –1992 ద్వారా పంచాయతీరాజ్ వ్యవస్థకు రాజ్యాంగ బద్ధతను కల్పించింది. దీనిలోని అంశాలకు సంబంధించి సరికానిది ఏది?

1) పంచాయతీరాజ్ వ్యవస్థకు 29 రకాల అధికారాలు, విధులు బదలాయింపు.

2) ఈ చట్టం 1993, ఏప్రిల్ 24 నుంచి అమల్లోకి వచ్చింది.

3) దీని ప్రకారం అన్నీ స్థాయిల్లో మహిళలకు $\frac{1}{3}$వ వంతు స్థానాలు రిజర్వు చేయాలి.

4) దీని ప్రకారం OBCలకు $\frac{1}{3}$వ వంతు స్థానాలను రిజర్వ్ చేయాలి.

**76.** రాష్ట్ర జాబితాలోని అంశాలపై పార్లమెంటు శాసనాలు చేసే అంశానికి సంబంధించి సరికానిది ఏది?

1) ఆర్టికల్ 249 – రాజ్యసభ తీర్మానించినప్పుడు

2) ఆర్టికల్ 250 – జాతీయ అత్యవసర పరిస్థితి విధించినప్పుడు

3) ఆర్టికల్ 252 – రాష్ట్రాల కోరికపై

4) ఆర్టికల్ 366 – కేంద్ర ఆదేశాలు రాష్ట్రాలు ధిక్కరించినప్పుడు

**77.** మనదేశంలో శాసన ప్రక్రియకు సంబంధించి సరికానిదాన్ని గుర్తించండి.

1) శాసన నిర్మాణ ప్రక్రియను బ్రిటన్ నుంచి గ్రహించాం.

2) శీర్షికా ప్రకటన దశలో బిల్లుపై ఓటింగ్ జరిగి, బిల్లు ఓడిపోతే ప్రభుత్వం రాజీనామా చేయాలి.

3) బిల్లు చట్టంగా మారడానికి 7 దశలను అధిగమించాలి.

4) మనదేశంలో పార్లమెంటు సమావేశం జరుగుతున్నప్పుడు ఒక బిల్లు చట్టంగా మారడానికి కనీసం 19 రోజుల సమయం పడుతుంది.

**78.** కిందివాటిలో సరికాని దాన్ని గుర్తించండి.

1) కార్పెట్ క్రాసింగ్ – అధికార పార్టీ సభ్యులు ప్రతిపక్షంలోకి ఫిరాయించడం.

2) కార్పెట్ బెగ్గర్ – ఒక స్థానికేతర అభ్యర్థి స్థానిక అభ్యర్థిని ఎన్నికల్లో ఓడించాలని కోరుకోవడం.

3) క్రాసింగ్ – ప్రతిపక్ష పార్టీ సభ్యుడు అధికార పార్టీలోకి ఫిరాయించడం.

4) ఎగ్జిట్ పోల్ – ఓటర్ల అభిప్రాయాలను తెలుసుకోవడం ద్వారా ఎన్నికల ఫలితాలను అంచనా వేయడం.

**79.** కిందివాటిలో సరికాని దాన్ని గుర్తించండి.

1) మనదేశంలో తొలి హంగ్ పార్లమెంట్ – 9వ పార్లమెంట్

2) మనదేశంలో సంకీర్ణ ప్రభుత్వాలకు శ్రీకారం చుట్టిన రాష్ట్రం – కేరళ

3) కేంద్రలో తొలి సంకీర్ణ ప్రభుత్వాన్ని కాంగ్రెస్ పార్టీ 2004లో ఏర్పాటు చేసింది.

4) ప్రతిపక్షాలు ప్రవేశపెట్టిన అభిశంసన తీర్మానం లోక్‌సభలో నెగ్గితే ప్రభుత్వం అధికారాన్ని కోల్పోతుంది.

**80.** కింది పార్లమెంటరీ పదజాలానికి సంబంధించి సరికాని దాన్ని గుర్తించండి.

1) గిలెటిన్ – బిల్లులను మూకుమ్మడిగా ఆమోదించడం.

2) సైనిడై – సమావేశాలు తిరిగి ఎప్పుడు ప్రారంభమవుతాయో తెలియజేయకుండా వాయిదా వేయడం

3) గ్యాలప్ పోల్ – ఓటు హక్కును వినియోగించుకున్న ఓటర్లను అంచనా వేయడం

4) స్నాప్ పోల్ – సభ పదవీకాలం ముగియడానికి ముందే సభను రద్దు చేయడం

**81.** 1958లో ఆంధ్రప్రదేశ్ విధాన పరిషత్ తొలగింపు తీర్మానాన్ని, 2007లో ఆంధ్రప్రదేశ్ విధాన పరిషత్ పునరుద్ధరణ తీర్మానాన్ని పార్లమెంటులో ఎవరు ప్రవేశపెట్టారు?

1) హెచ్.ఆర్. భరద్వాజ్ 2) వీరప్ప మొయిలీ

3) గులాంనబీ ఆజాద్ 4) కమల్‌నాథ్

**82.** కిందివాటిలో సరికానిదాన్ని గుర్తించండి. (విధాన సభ సభ్యుల సంఖ్య)

1) దిల్లీ – 70 2) పాండిచ్చేరి – 30

3) హరియాణా – 90 4) ఝార్ఖండ్ – 89

**83.** కిందివాటిలో సరికానిది ఏది?

1) ఏపీ విధాన పరిషత్‌కు తొలి డిప్యూటీ ఛైర్మన్ – జి.ఎస్. రాజు.

2) ఏపీ విధాన పరిషత్ తొలగింపు సమయంలో డిప్యూటీ ఛైర్మన్ – ఎ. చక్రపాణి

3) ఏపీ విధాన పరిషత్ పునరుద్ధరణ సమయంలో డిప్యూటీ ఛైర్మన్ – మహ్మద్ జానీ

4) ప్రస్తుతం ఏపీ విధాన పరిషత్ డిప్యూటీ ఛైర్మన్ – సతీష్ చంద్ర యాదవ్

**84.** కింది ఆర్టికల్స్‌కి సంబంధించి సరికానిది ఏది?

1) ఆర్టికల్ 254 – ఉమ్మడి జాబితాపై రాష్ట్రం శాసనాలు చేయగలదు.

2) ఆర్టికల్ 248 – అవశిష్టాధికారాలు కేంద్రానికి చెందుతాయి.

3) ఆర్టికల్ 253 – కేంద్రం విదేశాలతో చేసుకునే ఒప్పందాలను రాష్ట్రాలు గౌరవించాలి.

4) ఆర్టికల్ 250 – రాష్ట్ర జాబితాలో ఉన్న అంశాలపై రాష్ట్రం మాత్రమే శాసనం చేస్తుంది.

**85.** కిందివాటిలో సరికానిదాన్ని గుర్తించండి.

1) ఆర్టికల్ 206 – రాష్ట్ర ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్

2) ఆర్టికల్ 211 – న్యాయస్థానాల్లో విచారణలో ఉన్న కేసులను శాసన సభలో చర్చించరాదు.

3) ఆంధ్రప్రదేశ్‌లో విధాన పరిషత్‌కు ఛైర్మన్‌గా, విధానసభకు స్పీకర్‌గా వ్యవహరించిన వ్యక్తి – పి. రంగారెడ్డి

4) ఆర్టికల్ 208 – రాష్ట్ర శాసనసభలో ఉపయోగించే భాష

**86.** కిందివాటిలో అంతర్ రాష్ట్ర మండలికి సంబంధించి సరికానిది ఏది?

1) దీన్ని ఆర్టికల్ 263 ప్రకారం ఏర్పాటు చేశారు.

2) దీన్ని 1990, మే 29న వి.పి సింగ్ ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

3) దీనిలో కేంద్ర కేబినేట్ నుంచి 9 మంది సభ్యులుగా ఉంటారు.

4) దీన్ని 2003లో వాజ్‌పేయీ ప్రభుత్వం పునర్వ్యవస్థీకరించింది.

**87.** కిందివాటిలో విజయవాడ సమావేశానికి సంబంధించి సరికానిది ఏది?

1) ఈ సమావేశం 1983లో జరిగింది.

2) ఈ సమావేశానికి ఎన్టీఆర్ అధ్యక్షులు.

3) ఈ సమావేశానికి వాజ్‌పేయీ, చంద్రశేఖర్, ఫరూక్ అబ్దుల్లా హాజరయ్యారు.

4) ఈ సమావేశానికి 26 రాజకీయ పక్షాలు హాజరయ్యాయి.

**88.** బి.ఎన్ శ్రీకృష్ణ కమిటీలో సభ్యులు కానిది ఎవరు?

1) రవీందర్ కౌర్ 2) రణ్‌బీర్ సింగ్

3) ప్రఫుల్ పాటిల్ 4) అబూసలే షరీఫ్

**89.** కింద పేర్కొన్న కమిటీల అధ్యయనానికి సంబంధించి సరికానిది ఏది?

1) ఎ.ఒ. గోర్వాలా – అభివృద్ధి కార్యక్రమాల అమలు, పరిశీలన

2) ధరమ్ వీర్ – రైల్వే వ్యవస్థలో అవినీతి

3) సతీష్ చంద్ర – సివిల్ సర్వీస్ పరీక్షా విధానంపై సమీక్ష

4) రామస్వామి మొదలియార్ – పబ్లిక్ సర్వీసుల్లో ప్రతిభ ఆధారంగా భర్తీ

**90.** కింద పేర్కొన్న కమిటీల అధ్యయనాలకు సంబంధించి సరికానిది-

1) పాల్ ఆపిల్‌బీ – భారతీయ పాలనపై సర్వే

2) పి.సి. జైన్ – పాలనా చట్టాలపై సమీక్ష

3) వై.కె. అలఘ్ – అవినీతిరహిత పాలన

4) హోతా – సివిల్ సర్వీసుల ఉద్యోగుల అవినీతి తగ్గింపుపై సిఫార్సులు

**91.** షెడ్యూల్డ్ తెగలకు సంబంధించి కిందివాటిలో సరికానిది-

1) ఎస్టీ విద్యార్థులకు జాతీయ ఉన్నత విద్యాస్కాలర్‌షిప్ పథకం 2007లో ప్రారంభించారు.

2) ఆదివాసీ మహిళా స్వశక్తి కార్యయోజన పథకాన్ని 1999లో ప్రారంభించారు.

3) నేషనల్ ఎస్టీ ఫైనాన్స్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌ను 2001లో ప్రారంభించారు.

4) ఆదివాసీ మహిళా స్వశక్తి కార్యయోజన పథకాన్ని 2002లో ప్రారంభించారు.

**92.** షెడ్యూల్డ్ తెగలు, సంప్రదాయక అటవీ నివాస స్థానికుల చట్టానికి సంబంధించి సరికానిదాన్ని గుర్తించండి.

1) ఇది 2006, డిసెంబరు నుంచి అమల్లోకి వచ్చింది.

2) ఇది జమ్మూకశ్మీర్‌లో తప్ప దేశమంతా వర్తిస్తుంది.

3) ఇది 6వ షెడ్యూల్‌లో పేర్కొన్న రాష్ట్రాలకు వర్తించదు.

4) దీని ద్వారా ఎస్టీల అటవీ నివాస హక్కులను గుర్తిస్తారు.

**93.** కిందివాటిలో సరికానిది ఏది?

1) అటవీ చట్టం 1878 ద్వారా అడవులపై రాష్ట్రాలకు ఉండే అధికారం విస్తృతమైంది.

2) భారతదేశ మొదటి అటవీ విధానాన్ని 1894లో ప్రకటించారు.

3) 1935 భారత ప్రభుత్వ చట్టంలో అడవులు అనే అంశాన్ని కేంద్ర జాబితాలోకి మార్చారు.

4) భారత అటవీ చట్టం 1927 ప్రకారం అటవీ రేంజ్ అధికారులు, అటవీ గార్డులు IFS అధికారులతో కార్యనిర్వాహక వ్యవస్థకు అధికారాలు సమకూర్చారు.

**94.** వర్జీనియస్ జాక్సా కమిటీకి సంబంధించి సరికానిది ఏది?

1) ఇది గిరిజనుల సామాజిక, ఆర్థిక, విద్య, ఆరోగ్య స్థాయిలను అధ్యయనం చేసింది.

2) PESA చట్టాన్ని తొలగించాలని సిఫార్సు చేసింది.

3) గిరిజన ఆరోగ్య ఉప ప్రణాళికను రూపొందించి అమలు చేయాలి.

4) గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలు, కళలకు ప్రాధాన్యం ఇవ్వాలి.

**95.** కిందివాటిలో సరికానిదాన్ని గుర్తించండి.

1) ఆర్టికల్ 330 ప్రకారం లోక్‌సభలో ఎస్టీ వర్గాల వారికి కేటాయించిన స్థానాలు – 47

2) మహారాష్ట్ర, గుజరాత్‌లలో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి బోర్డులను ఏర్పాటు చేయాలని ఆర్టికల్ – 371లో పేర్కొన్నారు.

3) అరుణాచల్‌ప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక సదుపాయాలను నిర్దేశిస్తున్న ఆర్టికల్ – 371(4)

4) జాతీయ అటవీ విధానాన్ని 1991లో ప్రకటించారు.

**96.** రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిని, ఇతర న్యాయమూర్తులను ఏవిధంగా తొలగించవచ్చు?

1) గవర్నరు, రాష్ట్ర శాసన మండలి విన్నపం, మూడింట రెండో వంతు మెజారిటీతో

2) రాష్ట్రపతి, పార్లమెంటు విన్నపం, హాజరైన సభ్యుల ఓటింగ్‌లో మూడింట రెండో వంతు మెజారిటీతో

3) రాష్ట్రపతి, గవర్నరు సిఫారసు, రాష్ట్ర శాసన సభ తీర్మానంతో

4) సర్వోన్నత న్యాయస్థాన ప్రధాన న్యాయమూర్తితో

**97.** సుప్రీంకోర్టులో న్యాయమూర్తిగా నియమితులవడానికి కావాల్సిన అర్హత-

1) హైకోర్టులో 5 సంవత్సరాలు న్యాయవాదిగా పనిచేసి ఉండాలి

2) న్యాయశాఖలో పీహెచ్‌డీ పట్టా పొంది ఉండాలి

3) కేంద్ర న్యాయశాఖామంత్రిగా పనిచేసిన అనుభవం ఉండాలి

4) హైకోర్టులో 5 సంవత్సరాలు న్యాయమూర్తిగా లేదా 10 సంవత్సరాలు న్యాయవాదిగా పనిచేసి ఉండాలి.

**98.** భారత పౌరులకు దేని ప్రాతిపదికగా ఓటు హక్కు సంక్రమిస్తుంది?

1) విద్య ఆధారంగా
2) వయసు ఆధారంగా
3) కులం ప్రాతిపదికగా
4) సంపన్న హోదా ప్రాతిపదికగా

**99.** ఏ రాజ్యాంగ సవరణ ద్వారా దిల్లీ, పాండిచ్చేరి (పుదుచ్చేరి), కేంద్రపాలిత ప్రాంతాల శాసన సభ్యులు రాష్ట్రపతి ఎన్నికల్లో ఓటు వేసే హక్కును పొందారు?

1) సవరణ 63 2) సవరణ 70 3) సవరణ 67 4) సవరణ 77

**100.** భారత రాజ్యాంగంలో ఏక కేంద్ర లక్షణం కాని అంశం ఏది?

1) ఏక పౌరసత్వం 2) సమీకృత న్యాయవ్యవస్థ

3) రాజ్యసభలో రాష్ట్రాలకు ప్రాతినిధ్యం 4) అఖిలభారత సర్వీసులు

**101.** మనదేశంలో లోటు ద్రవ్య విధానాన్ని అధికంగా ఉపయోగించిన ప్రణాళిక?

1) 2వ 2) 5వ 3) 11వ 4) 8వ

**102.** 6వ ప్రణాళిక పెట్టుబడి వ్యయం ఎంత?

1) రూ.39,426 కోట్లు 2) రూ.42,250 కోట్లు

3) రూ.68,246 కోట్లు 4) రూ.28,520 కోట్లు

**103.** విదేశీ సహాయాన్ని అధికంగా ఉపయోగించిన ప్రణాళిక-

1) 3వ 2) 6వ 3) 8వ 4) 11వ

**104.** మనదేశంలో దేశీయ బడ్జెట్ వనరుల ద్వారా అధిక నిల్వలు సమకూర్చుకున్న ప్రణాళిక ఏది?

1) 2వ 2) 7వ 3) 4వ 4) 8వ

**105.** మొదటి ప్రణాళికలో వ్యవసాయం, నీటిపారుదలపై చేసిన వ్యయం ఎంత?

1) రూ.300 కోట్లు 2) రూ.600 కోట్లు 3) రూ.1500 కోట్లు 4) రూ.8500 కోట్లు

**106.** ఏ పారిశ్రామిక తీర్మానం చిన్న పరిశ్రమలకు 807 వస్తువులు రిజర్వు చేసింది?

1) 1977 2) 1980 3) 1956 4) 1991

**107.** 'సేవ'లను పారిశ్రామిక రంగంలో భాగంగా పరిగణించిన మొదటి పారిశ్రామిక తీర్మానం ఏది?

1) 1956 2) 1948 3) 1991 4) 1980

**108.** 'ఆర్థిక రాజ్యాంగం' అని ఏ పారిశ్రామిక తీర్మానాన్ని పరిగణిస్తారు?

1) 1948 2) 1977 3) 1991 4) 1956

**109.** ఏ పారిశ్రామిక తీర్మానం ప్రకారం జాబితా (సి)లోని పరిశ్రమలపై ప్రభుత్వ అజమాయిషీ నామ మాత్రంగా ఉంటుంది?

1) 1971 2) 1956 3) 1973 4) 1990

**110.** కిందివాటిలో ఏది లేకుండా అభివృద్ధి సాధ్యం కాదు?

1) మార్కెట్‌లో విస్తృతి 2) లాభం కోసం ప్రోత్సాహకం

3) ద్రవ్యోల్బణం 4) విదేశీ సహాయం

**111.** GATT లోని ఆర్టికల్ – 1కు సంబంధించి కిందివాటిలో ఏది సరైంది?

1) విదేశీ వ్యాపారంలో అన్ని దేశాలకు సమాన ప్రాతినిధ్యం ఇవ్వాలి.

2) సన్నిహితంగా ఉన్న దేశాలకు మాత్రమే ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలి.

3) స్వదేశంలో పరిశ్రమలు కాపాడుకోవడానికి దిగుమతి కోటాను అన్ని దేశాలు విధించే అవకాశం లేదు.

4) రెండు దేశాల మధ్య మాత్రమే అత్యంత అభిమాన దేశం ఒప్పందం జరిగింది.

**112.** ఇప్పటి వరకు ఎనిమిది GATT (General Agreement on Tariffs and Trade) సమావేశాలు జరిగాయి. అయితే ఇవి ఏ సంవత్సరాల మధ్య జరిగాయి?

1) 1947 – 1993 2) 1948 – 1994 3) 1947 – 1994 4) 1947 – 1995

**113.** GATT ఒప్పందాలు ప్రధానంగా దేనికి సంబంధించినవి?

1) వస్తువులు 2) సేవలు 3) వస్తు సేవలు 4) ఏదీకాదు

**114.** కిందివాటిలో ద్రవ్య సరఫరాలో భాగం ఏది?

1) కరెన్సీ 2) డిమాండ్ – డిపాజిట్లు

3) రిజర్వు బ్యాంకు దగ్గర ఉన్న ప్రభుత్వేతర డిపాజిట్లు 4) పైవన్నీ

**115.** కిందివాటిలో WTOకు సంబంధించి సరైంది-

1) ఇది GATTకు కొనసాగింపు 2) ఒప్పందాలు శాశ్వతమైనవి

3) ఐక్యరాజ్యసమితితో సంబంధాలు లేవు 4) చట్టబద్ధత లేదు

**116.** భారతదేశంలో అడవులు కింద ఉన్న భూవిస్తీర్ణం క్రమేపీ-

1) స్థిరంగా ఉంది 2) పెరుగుతోంది

3) తగ్గుతోంది 4) ఉండాల్సిన శాతం కంటే వేగంగా పెరుగుతోంది

**117.** భారతదేశంలో పూర్తిగా సేంద్రియ వ్యవసాయం చేస్తున్న మొదటి రాష్ట్రం ఏది?

1) హిమాచల్‌ప్రదేశ్ 2) సిక్కిం 3) కేరళ 4) పంజాబ్

**118.** చెరువుల ద్వారా ఎక్కువగా వ్యవసాయం సాగుచేస్తున్న రాష్ట్రాలు?

1) ఈశాన్య భారత రాష్ట్రాలు 2) దక్షిణ భారత రాష్ట్రాలు

3) ఉత్తర భారత రాష్ట్రాలు 4) మధ్య భారత రాష్ట్రాలు

**119.** కుటుంబ సభ్యులకు సముచిత జీవన ప్రమాణం కల్పించే భూమి పరిమాణాన్ని ఏమంటారు?

1) భూకమతం 2) ఉపాంత కమతం 3) ఆర్థిక కమతం 4) పాక్షిక కమతం

**120.** ఒక రైతు అయిదు ఎకరాల భూమిని కలిగి ఉంటే దాన్ని ఏ కమతంగా భావిస్తాడు?

1) చిన్న కమతం 2) ఉపాంత కమతం

3) పాక్షిక మధ్య తరహా కమతం 4) మధ్య తరహా కమతం

**121.** ప్రస్తుత వ్యవసాయ విధానం ప్రకారం వ్యవసాయంలో వార్షిక వృద్ధిరేటు ఎంత సాధించాలి?

1) 6% 2) 7.6% 3) 8% 4) 4%

**122.** కిందివాటిలో రెయిన్‌బో విప్లవంలో ఏవి అంతర్భాగాలు?

1) నీలి విప్లవం 2) శ్వేత విప్లవం 3) హార్టికల్చర్ 4) అన్నీ

**123.** 'ఆహార భద్రత' ముఖ్య ఉద్దేశం ఆరోగ్యంగా జీవించడానికి అవసరమైన పోషక విలువలున్న ఆహారం ప్రజలందరికీ లభించడం. దీంతోపాటు ఆహార భద్రతకు సంబంధించిన అంశాలు ఏవి?

1) ఆహారం చాలినంత పరిమాణంలో లభించాలి

2) ఆహారం లభ్యత దీర్ఘకాలం నిలకడగా కొనసాగాలి

3) ప్రజలకు సరిపడా ఆహారాన్ని కొనుగోలు చేసుకునే శక్తి ఉండాలి

4) పైవన్నీ

www.eenadupratibha.net

**124.** ఆహార వ్యవసాయ సంస్థ ప్రకారం ఆహారధాన్యాల దినసరి, తలసరి వినియోగం ఎంత ఉండాలి?

1) 440 గ్రా. 2) 250 గ్రా. 3) 650 గ్రా. 4) 186 గ్రా.

**125.** 'ఆహార భద్రతలో ఆహారధాన్యాల లభ్యతతోపాటు క్రమేపీ ఏ అంశాలు పరిగణనలోనికి వస్తాయి?

ఎ) పాలు, పాల పదార్థాలు బి) పండ్లు

సి) గుడ్లు, మాంసం డి) తాగునీరు

1) డి మాత్రమే 2) ఎ మాత్రమే 3) ఎ, సి 4) ఎ, బి, సి, డి

**126.** భారత ప్రభుత్వం 2016 – 17 బడ్జెట్‌లో 'ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన' పథకానికి రూ.5,500 కోట్లు కేటాయించింది. అయితే ఈ పథకం కింద ఎంత భూమికి అదనంగా నీటి పారుదల కల్పిస్తామని కేంద్రం ప్రకటించింది?

1) 28.5 లక్షల హెక్టార్లు 2) 10 వేల హెక్టార్లు

3) 18.7 లక్షల హెక్టార్లు 4) 22.4 లక్షల హెక్టార్లు

**127.** నాబార్డు ఏర్పడక ముందు రిజర్వు బ్యాంకు ఏర్పాటు చేసిన సంస్థ ఏది?

1) జాతీయ వ్యవసాయ స్థిరీకరణ నిధి

2) వ్యవసాయ పరోక్ష సహాయ అభివృద్ధి సంఘం

3) రాష్ట్రీయ వ్యవసాయ పరపతి నిధి

4) గ్రామీణ వ్యవసాయ బ్యాంకు

**128.** వ్యవసాయ రంగానికి అవస్థాపనా సౌకర్యాలు కల్పించడానికి ఏ బ్యాంకు గ్రామీణ అవస్థాపనా నిధిని ఏర్పాటు చేసింది?

1) భారతీయ స్టేట్ బ్యాంకు 2) గంగా గ్రామీణ బ్యాంకు

3) నాబార్డు 4) కేంద్ర వ్యవసాయ సహకార పరపతి బ్యాంకు

**129.** ఈ మధ్యకాలంలో సూక్ష్మవిత్తం (మైక్రో ఫైనాన్స్) అనే పద్ధతి బాగా ప్రాచుర్యం పొందింది. దీని లక్ష్యం పేదవారికి బ్యాంక్ సదుపాయాన్ని కల్పించడం. అయితే ఈ సూక్ష్మవిత్తం అదనపు లక్ష్యం ఏమిటి?

1) రుణ మంజూరుకు సంబంధించిన వ్యయం తగ్గించడం.

2) రుణం సమర్థంగా వసూలు చేయడం.

3) వ్యవసాయ ఎగుమతులకు అధిక రుణాలు మంజూరు చేయడం.

4) రుణ మంజూరుకు సంబంధించిన వ్యయం తగ్గించడం, రుణం సమర్థంగా వసూలు చేయడం.

**130.** క్రమబద్ధీకరణ మార్కెట్ల ముఖ్య లక్ష్యం మార్కెటింగ్ వ్యవస్థను అభివృద్ధి పరచడం ఎందుకంటే.

1) ఉత్పత్తిదారులు, వినియోగదారుల మధ్య ధర విస్తరణ తగ్గించడానికి

2) వ్యాపారులు, కమిషన్ ఏజెంట్ల నిష్కార్య లాభాలను తగ్గించడానికి

3) వ్యవసాయ వస్తువులకు గిట్టుబాటు ధర ఉండే విధంగా చూడటం

4) పైవన్నీ

**131.** కింది ఏ కార్మికుల సంఖ్య 2001 – 11 మధ్య పెరిగింది?

1) వ్యవసాయదారులు 2) వ్యవసాయ కూలీలు

3) గృహ పారిశ్రామిక కార్మికులు 4) ఇతర కార్మికులు

**132.** 2011 జనాభా గణన ప్రకారం స్త్రీలలో పని భాగస్వామ్య రేటు?

1) 20.5% 2) 22.5% 3) 25.5% 4. 27.5%

**133.** 2011 జనాభా లెక్కల ప్రకారం భారతదేశంలో స్త్రీ, పురుషుల నిష్పత్తి?

1) పెరిగింది 2) స్థిరంగా ఉంది 3) తగ్గింది 4) చెప్పలేం

**134.** ఒక వ్యక్తిని అక్షరాస్యుడిగా పరిగణించాలంటే చదవడం, రాయడంతో పాటు అతడు/ఆమె కనీసం ఎన్నేళ్లు ఉండాలి?

1) 5 2) 7 3) 4 4) 10

**135.** మనదేశంలో ప్రస్తుతం అత్యల్ప లింగ నిష్పత్తి ఉన్న రాష్ట్రం-

1) హరియాణా 2) జమ్మూకశ్మీర్ 3) సిక్కిం 4) పంజాబ్

**136.** భారత్‌లో పురాతనమైన పెద్ద పరిశ్రమ?

1) పంచదార పరిశ్రమ 2) తేయాకు పరిశ్రమ
3) వస్త్ర పరిశ్రమ 4) జనపనార పరిశ్రమ

**137.** భారత్‌లో మొదటి ఆధునిక వస్త్ర పరిశ్రమను ఎక్కడ స్థాపించారు?

1) పశ్చిమ బెంగాల్ 2) బొంబాయి 3) పంజాబ్ 4) మద్రాసు

**138.** భారతదేశ విభజన వల్ల అధికంగా నష్టపోయిన పరిశ్రమ?

1) జనపనార పరిశ్రమ 2) చేనేత పరిశ్రమ
3) తోళ్ల పరిశ్రమ 4) రంగుల పరిశ్రమ

**139.** భారత్‌లో మొదటి పంచదార మిల్లును బీహార్‌లో ఎప్పుడు స్థాపించారు?

1) 1903 2) 1876 3) 1908 4) 1931

**140.** బ్రిటిష్ కాలంలో ఏ సమయాన్ని వాణిజ్య మూలధన దశగా పేర్కొంటారు?

1) ప్లాసీయుద్ధం 18వ శతాబ్దం వరకు ఉన్న కాలం
2) బెంగాల్ విభజన నుంచి 1915 వరకు ఉన్న దశ
3) 1909 నుంచి 1924 వరకు ఉన్న కాలం
4) ఏదీకాదు

**141.** తృతీయ రంగంలో లేని అంశం-

1) అడవులు 2) వర్క్‌షాప్‌లు 3) మిల్లులు 4) పైవన్నీ

**142.** కిందివాటిలో సరికానిది ఏది?

1) 2001లో మొత్తం జనాభాలో శ్రామికులు 39%
2) 2001లో శ్రామికుల జనాభాలో స్త్రీలు 26%
3) 2001లో అత్యల్పంగా స్త్రీలు కార్మికులుగా నమోదయ్యారు.
4) 2011లో శ్రామికులు 39.8% మంది ఉన్నారు.

**143.** కిందివాటిలో అభివృద్ధి చెందుతున్న దేశాల లక్షణం కానిది ఏది?

1) ప్రచ్ఛన్న నిరుద్యోగం 2) ఎక్కువ పేదరికం
3) జనాభా విస్ఫోటనం 4) తక్కువ ఆదాయ అసమానతలు

**144.** భారతదేశంలో అత్యధికంగా కార్మికులు ఏ రంగంలో ఉన్నారు?

1) ప్రాథమిక 2) ద్వితీయ 3) తృతీయ 4) అన్ని రంగాల్లో సమానం

www.eenadupratibha.net

**145.** 2014లో ద్వితీయ రంగంలో శ్రామికులు -

1) 47.7% 2) 24.7% 3) 28.1% 4) 12.5%

**146.** కిందివాటిలో నూతన ఆర్థిక సంస్కరణలో భాగంగా చేపట్టిన స్థూల ఆర్థిక స్థిరీకరణ చర్యల్లో అంతర్భాగం కానిది-

1) సరళీకరణ 2) ద్రవ్యోల్బణ నియంత్రణ

3) చెల్లింపుల శేషంలో సర్దుబాటు 4) కోశలోటు సర్దుబాటు

**147.** రాజ్యాంగంలోని ఏ ఆర్టికల్ ప్రకారం సాంఘిక న్యాయం, స్వయం సమృద్ధి, సంపూర్ణ ఉద్యోగిత అభివృద్ధి లక్ష్యాలను సాధించడానికి ప్రణాళిక సంఘం ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది?

1) ఆర్టికల్ 38 2) ఆర్టికల్ 39 3) ఆర్టికల్ 41 4) ఆర్టికల్ 43

**148.** ఏ ప్రణాళికా కాలంలో జమీందారి విధానం రద్దయ్యింది?

1) 2వ 2) 1వ 3) 4వ 4) 3వ

**149.** వివిధ ప్రణాళికలు సాధించిన తలసరి ఆదాయ వృద్ధిరేట్లను జతపరచండి.

| ప్రణాళికలు | వృద్ధిరేట్లు |
|---|---|
| 1) 1వ | ఎ) 1.5% |
| 2) 2వ | బి) 2.2% |
| 3) 3వ | సి) 0.3% |
| 4) 4వ | డి) 2.4% |

1) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి 2) 1-డి 2-బి, 3-ఎ, 4-సి

3) 1-డి, 2-బి, 3-సి, 4-ఎ 4) 1-బి, 2-డి, 3-సి, 4-ఎ

**150.** శక్తి వనరులకు అధిక ప్రాధాన్యం ఇచ్చిన ప్రణాళిక ఏది?

1) 3వ 2) 4వ 3) 6వ 4) 5వ

# సమాధానాలు

1-4; 2-4; 3-1; 4-4; 5-2; 6-1; 7-3; 8-1; 9-2; 10-4; 11-1; 12-4; 13-1; 14-2; 15-2; 16-3; 17-1; 18-1; 19-2; 20-1; 21-4; 22-2; 23-1; 24-2; 25-1; 26-2; 27-1; 28-2; 29-2; 30-1; 31-2; 32-3; 33-1; 34-3; 35-1; 36-3; 37-4; 38-1; 39-2; 40-1; 41-4; 42-3; 43-3; 44-2; 45-4; 46-4; 47-4; 48-1; 49-3; 50-1; 51-3; 52-4; 53-1; 54-3; 55-3; 56-3; 57-4; 58-4; 59-4; 60-2; 61-2; 62-4; 63-3; 64-4; 65-2; 66-3; 67-4; 68-1; 69-1; 70-2; 71-3; 72-1; 73-3; 74-3; 75-4; 76-4; 77-2; 78-3; 79-4; 80-3; 81-1; 82-4; 83-4; 84-4; 85-4; 86-3; 87-4; 88-3; 89-2; 90-3; 91-2; 92-3; 93-3; 94-2; 95-4; 96-2; 97-4; 98-2; 99-2; 100-3; 101-1; 102-1; 103-1; 104-4; 105-2; 106-1; 107-3; 108-4; 109-2; 110-4; 111-1; 112-3; 113-1; 114-4; 115-2; 116-2; 117-2; 118-2; 119-3; 120-1; 121-4; 122-4; 123-4; 124-1; 125-4; 126-1; 127-2; 128-3; 129-4; 130-4; 131-2; 132-3; 133-1; 134-2; 135-1; 136-3; 137-2; 138-1; 139-1; 140-1; 141-4; 142-3; 143-4; 144-1; 145-2; 146-1; 147-2; 148-2; 149-3; 150-3.

**(ఈ నమూనా ప్రశ్నపత్రాన్ని తిరుపతిలోని శ్రీ ప్రజ్ఞా అకాడెమీకి చెందిన నిపుణులు రూపొందించారు.)**

www.eenadupratibha.net